# నేను అపరాధిని

ఆంగ్లమూలం: శ్రీ అమృతవల్లి
అనువాదం: విశాఖ



నేను ఇకమీదట నిద్రపోలేను. ఇలా నిశ్శబ్దంగా వెల్లకిలా పడుక్కుని ఇంటి కప్పుకేసి చూస్తూ జాగరం చెయ్యడం ఇది [illegible]రోజు. నా కళ్ళు ఈ చీకటికి అలవాటు పడ్డాయి. చీకట్లో కూడా గదిలోని అన్ని వస్తువులనీ గుర్తు పట్టగలను. కానీ అవన్నీ ఏవిటో క్రొత్తగా శత్రువుల్లాగున్నాయి.

నేను పగలంతా ఎలాగో గడిపేస్తున్నాను. కానీ రాత్రిళ్ళ ఆలోచనలతో ఒంటరిదాన్నవుతున్నాను.

నా ఆలోచనలు...ఆగదిని లౌకిక సంబంధమైన మనుష్యుల ఆకారాలతో నింపేస్తాయి. కన్నుమూస్తేచాలు రక్తపు ఎఱ్ఱటి రంగు నా మనస్సులో ప్రవహిస్తుంది. విరామం లేకుండా నా చెవుల్లో మనుష్యుల ఉద్రేక పూరితమైన కేకలు గింగుర్లు పెడతాయి. ఆ తర్వాత భయంకరమైన ఆర్తనాదాలు.

ఓ భగవంతుడా! ఆ కేకలు...!

బడిలో మాకెబెత్‌గా నటించి బహుమతి నందుకోవడం నాకు గుర్తే (నా గొంతుక బొంగురుగా ఆడపిల్లదిలాగ ఉండక పోవడం వల్ల ఎప్పుడూ మొగ పాత్రలనే వేసేదాన్ని!)

'ఇంక నిద్రచాలు!' 'మాకెబెత్ నిద్రని చంపాడు.'

మునుపు ఈ వాక్యాలలోని భావాన్ని నేను అర్థం చేసుకున్నానా? నేనింకీలాగ ఎంతో కాలం గడపనేరను. నేను నాతో నేనే ఇంకా చాలాకాలం జీవించాలి. నా ఆలోచనలతో, నా మనస్సాక్షితో నా భావాలతో జీవించాలి. ఈ భూమ్మీద నాకున్న సంవత్సరాలలో ఇరవైఏళ్ళే గడిపాను.

లేచి నేను వ్రాస్తాను. నా బరువుని దింపేసుకుంటాను.

* * *

అసలు ప్రారంభంనించీ మొదలుపెట్టనివ్వండి. నేను అతి అందమైన ప్రదేశంలో ఉంటున్నాను. ప్రశాంతమైన చిత్తరువువంటి సుందరమైన స్థలం.

ప్రయాణంలోని ఆఖరిదశలో వున్న ఆ నదీతీరాన మా యిల్లు. సముద్రానికి అర్థమైలు దూరం కూడా లేదు. రాత్రిళ్ళ రైలు చక్రాలు పట్టాలపై వెళ్తూ లయబద్ధంగా చప్పుడు చేస్తూన్నట్లుగా సముద్ర ఘోషతో చల్లటిగాలి వీస్తుంది.

మానవుడి ప్రవేశపు అందాన్ని పాడు చెయ్యలేదు. ఇక్కడ దృగ్గోచరమైన అందమేగాక ఐహికమైన అందంకూడా ఉంది. ప్రేమ. నమ్మకం. ధర్మం.

అంగ వైకల్యులైన వారికోసరం కట్టించిన 'బోజుహోమ్' ఉంది. మూగవారికి కట్టించిన బడి. ఆ బడిపిల్లలు సంతోషంగా, సహజంగా మూగసంజ్ఞలతో మాట్లాడుకుంటూ ప్రొద్దున్నా సాయంత్రం వెళ్తారు.

గ్రుడ్డివారికోసరం కట్టించిన 'సెయింట్

లాంటి ఇన్స్టిట్యూట్ ఫర్ బ్లయిండ్' ఉంది.

మూణ్ణాళ్ళక్రితం ఆ రహదారిదాటి బజారు కెళ్లాను నా సామానన్నీ కొనుక్కుని కొట్లన్నీ దాటి మాసందు మెయినురోడ్డుని కలిసేచోట నిల్చున్నాను.

ట్రాఫిక్కు తగ్గటంకోసం కాచుకున్న పుడు ఒకాయన నల్లకళ్ళద్దాలు వేసుకుని చేతిలో కర్రతో నాకేసి తడుముకుంటూ వచ్చాడు. మధ్యవయస్కుడేను.

'ఎవరైనా దయాత్ములు గ్రుడ్డివాళ్ళ ఇన్స్టిట్యూట్‌కి దారి చూపుతారా?' అన్నాడు జనాంతికంగా.

ఆ మధ్యాహ్నం అక్కడున్న ఒక్క దయాత్మురాల్ని నేను.

'అది రోడ్డుకావ్రక్కన ఉందన్నయ్యా!'

'ట్రాఫిక్కు చాలా వుందా ?'

'ఒక్క నిముషంలో రద్దీ తగ్గుతుంది. నేను మిమ్మల్ని ఆ ప్రక్కకి తీసుకెళ్తాను.'

'భగవంతుడు నిన్ను రక్షిస్తాడమ్మా! నా చెయ్యి పట్టుకుంటావా ?'

నా పార్సెల్సుని నా కుడిచేతి మీదికి మార్చుకుని ఎడంచేతిని అతనికిచ్చాను. ట్రాఫిక్కు తగ్గింది. రోడ్డులో ఒక్క పురుగు కూడా లేదు.

గ్రుడ్డివాని పట్టు బిగిసింది. నేను వెనక్కి తిరిగి నొప్పి పెడుతోందని చెప్దా మనుకున్నాను కాని హఠాత్తుగా ఆగి పోయాను.

ఏదో సరిగ్గా లేదనిపించింది. ఏదో తెలియని భయం నన్ను ఆవహించింది.

నేను బిర్ర బిగుసుకుపోతూంటే అతను చేతిలోని కర్ర పారేసాడు. అతని చెయ్యి, ఏదో వ్యసనంలాగ, గట్టిగా పట్టుకుంది. నాకేసి వచ్చాడు.

నోరు తెరచానే గానీ మాట బయటకి రాలేదు. నా పార్సెల్సు కొయ్యబారిన చేతు ల్లోంచి క్రింద పడిపోయాయి. అతన్ని కొట్టడానికి చెయ్యెత్త లేకపోయాను.

నిస్సహాయంగా చూస్తూ ప్రతిఘటించ డానికి ప్రయత్నిస్తూంటే పెద్ద శబ్దంతో వోక్స్ వాగన్ నిశ్శబ్దాన్ని చీలుస్తూ నన్నా అచేతనా అవస్థనించి లేపింది. అతని చెయ్యి నా నోరుని నొక్కుతోంది. నేను విడుల్చు కోవాలని గింజుకున్నాను.

వోక్స్ వాగన్ వెళ్ళి కీచుమంటూ ఆగింది. ఆ గ్రుడ్డి మనిషి నన్ను వదలి పారిపోయాడు. పార్సెల్సు మీదగా కారుకేసి కాలు జారి పడిపోయాను.

*   *   *

ఆ సమయానుకూల రక్షణ తర్వాత దెబ్బతిన్న నా నరాలని సరిదిద్దుకోవడానికి సెలవు తీసుకుని చాలరోజులే వెళ్ళిపోయాను. నాలుగురోజుల క్రితమే వచ్చాను.

ఆ సాయంత్రం. సంధ్యా సమయాన్న జాగ్రత్తగా నదీతీరాన్న వ్యాహ్యాళికని వెళ్ళాను. తుఫాను ఉధృతంనుంచి అప్పుడే కోలుకుంటున్నాం. నేల చాలా తేమగా జారుడుగా ఉంది. నది నిండుగా బురదతో ప్రవహిస్తోంది. సాధారణంగా ఆ ప్రదేశాన్ని ప్రశాంతంగా గేదెలు గడ్డిని మేస్తూండేవి. దానికి ఇప్పుడిది పూర్తిగా వ్యతిరేకం.

ఒంకర టింకరగా, పడుతూ లేస్తూ ప్రవహిస్తున్న నీటిని చూస్తూన్న నేను, గ్రుడ్డివాని కర్ర నా వెనకాల టక్కు మనటం విని హఠాత్తుగా వెనక్కి తిరిగాను.

'దయచేసి నాకు దారిచూపుతారా? నేల బాగా జారుతోంది. నదికూడా చాలా దగ్గరగా వుంది' అన్నాడు.

అతడు నన్ను చూసాడా? లేక నేనున్నానని ఊహించాడా?

నేను భయపడ్డాను. చీరకుచ్చెళ్ళు [illegible] కుని పరిగెత్తాను.

నన్ను ఏది ఆపిందో తెలవదు. కానీ ఆగాను. ఆయాసపడుతూ వెనక్కి తిరిగాను.

భయంతో నిశ్చేష్టురాలై నిల్చాను. అతనికాలు జారింది. చేతులుజాపి ఆడి స్తున్నాడు. ఒక్కోక్షణానికీ జారి జారి నదిలో పడిపోతున్నాడు.

అతను నిజంగా గ్రుడ్డి వాడేను. వెనక్కి పరిగెత్తాను. అరుస్తూ, పిలుస్తూ పరు గెత్తాను. నాకేకలు అతని భీతావహ కేక

# ఓం నమః శివాయ

కం.. అశ్రుధార లర్పించితిన్
అభిమానిని, అభిలాషిని, అపేక్షించితిని
అక్రమ పద్ధతిని కాదు
అనుసరింతు అత్యంత అమృత అఖండునిన్!

ఆర్భాట ఆశలు లేవు
ఆక్రోశించె ఆవేశ ఆవేదనలు
ఆక్రమించె ఆశ్చర్యలు
ఆలోచించి, ఆదరించు ఆపద్రక్షకా!

ఇందు ధరా ఇక సైనన్
ఇంటి ఇల్లాలను ఇల్లు నవ్వుపువ్వుగా మార్చె
ఇల్లే ఇంద్ర భవనంగా
ఇంపు సొంపుగల ఇంతినే ఇవ్వు నీ దీవెనల్,

ఈడేరు నా ఈప్సితమ్
ఈడ్వలేను నిరుత్సాహ నిర్లిప్తత నికన్
ఈశాధీశు డౌనిన్
ఈసడింప, ఛీత్కరింప, చాటించి, చాటెదన్,

రచయిత్రి: శ్రీమతి సరస్వతీగిరి

అతో కల్సి వదిబిలాల చప్పుళ్ళ కంటేనూ సముద్రపు ఘోషకంటె గట్టిగా వినబడ్డాయి.

అతన్ని నది సముద్రంలోకి తీసుకుపోయింది. నేను ఈదనేరను.

# నేను అపరాధిని

మిగతాదంతా అయోమయమైన జ్ఞాపకాలు. వోపాఠకుడా నువ్వే బాగా ఊహించుకోగలవు. అగ్నిప్రమాదం తర్వాతగానీ, వరదల తర్వాతగానీ జనం గుంపులుగా చేరితే ఎలావుంటుందో నువ్వు జ్ఞాపకం చేసుకుంటే నీకే తెలుస్తుంది— నేను వచ్చీరాని— భాషతో దాన్ని చెప్పే కంటేను.

కానీ ఈ పాపిష్టి ఆత్మ తనవల్ల జరిగిన అన్యాయం చూస్తూ ఎంత బాధతో ఒక సాక్షిగా నిలబడిందో, అది పడ్డ వేదనంతా నువ్వు అర్థం చేసుకోగలవా? ఆ వేకవేల ప్రశ్నలకు ప్రధానసాక్షిగా సమాధానాలు చెప్పాల్సి వచ్చింది. హీరోయినులాగా ఊరూపేరూ లేని గ్రుడ్డివాడిని చచ్చి పోతూంటే రక్షించజూచానని జనం పొగుడుతూంటే దానికి అనర్హురాలనని తెల్సి నే పడ్డ వేదనని అర్థం చేసుకోగలవా?

అయ్యో! వాళ్ళకే ఈ హీరోయిను అంతసేపూ అక్కడే వుండి, ఆ నిస్సహాయుని నిర్దయగా వదిలేసిందని తెలిస్తే హంతకిగా మార్చెయ్యరూ?

ఆ రాత్రంతా రక్షకదళం,—గజ ఈతగాళ్ళూ అగ్నిమాపకదళం .. అతనికోసరం వెదికారు. నది అంతా తిరగతోడారు. ఆ చోటంతా దీపాలతో వెలిగి పోయింది.

ప్రార్థించడం కూడా చేతగాక ఆ రాత్రంతా నదీ తీరాన్నే చూస్తూ కూర్చున్నాను.

కానీ ఈ రాత్రి. ఈ రాత్రి నేను ఒకర్తినే ఒంటరిగా వున్నాను. నేనేమీ చెయ్యనేరను.

పున్నమి చంద్రుడు మెరుస్తున్నాడు. బాల్కనీలో నిల్చుని, తెల్ల మేఘం తునక తీరికగా పయనించటం చూసాను. ఆ పెద్ద రావిచెట్టు నిశ్శబ్దంగా నిల్చుంది. ఒక్క ఆకైనా కదలటం లేదు. నా అపరాధం నా ఆత్మమీద నిల్చినట్టుగానే తేమగా వున్న గాలి బరువుగా నిల్చుంది.

నేనీకథ ఎవరికి చెప్పుకోను? ఆ కేకల నుంచి ఎలా పారిపోగలను? నా నీడనుంచి— నానుంచి,—నేనే ఎలా తప్పించుకోగలను.

దూరంగా నీటిమీద వెలుతురు మిణుకు మిణుకుమంది. నా మనస్సాక్షిలో కూడా ప్రకాశించింది.

రేపు నేను 'సెయింట్‌లూయి ఇన్‌స్టిట్యూట్ ఫర్ బ్లయిండ్'కి వెళ్ళి ట్రెయినింగులేని ఆడది వారి పనులలో సాయం చెయ్యవచ్చేమోనని కనుక్కుంటాను. ఎక్కడైనా నాకు ప్రశాంతత లభిస్తుందంటే అది అక్కడే దొరుకుతుంది.




